క్లుప్తంగా

అంగన్‌వాడీలో సామూహిక అక్షరాభ్యాసాలు



సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న ఏసీడీపీఓ లావణ్య, సూపర్‌వైజర్

పామూరు: స్థానిక 3వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ అధ్యక్షతన సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఏసీడీపీఓ లావణ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు 3 ఏళ్లు నిండిన పిల్లలను విధిగా అంగన్‌వాడీ కేంద్రానికి పంపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన పౌష్టికాహారం, క్రమశిక్షణ, ఆటపాటలతో కూడిన విద్య అందిస్తామన్నారు.

ఏఓగా యుగంధరరెడ్డి బాధ్యతల స్వీకరణ



ఈకేవైసీని పరిశీలిస్తున్న ఏఓ యుగంధరరెడ్డి

టంగుటూరు: జరుగుమల్లి వ్యవసాయాధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై టంగుటూరు వ్యవసాయాధికారిగా నియమితులైన యుగంధరరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. టంగుటూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏఓ స్వర్ణలత బదిలీపై మద్దిపాడి మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఓ యుగంధరరెడ్డి జమ్ములపాలెం రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఈ–కేవైసీని పరిశీలించి మాట్లాడుతూ జూలైలో అన్నదాత సుఖీభవ నగదు రూ.5000 జమ అవుతుందని, మండలంలోని 18 రైతు సేవా కేంద్రాల్లో మొత్తం 5241 రైతులు ఉన్నారని, అన్నదాత సుఖీభవ నగదు జమ అవ్వాలంటే ప్రతి ఒక్క రైతు గ్రామ సహాయకుల వద్ద ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

పిల్లలను శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

సింగరాయకొండ: చిన్నారులను శ్రీరాంనగర్ మోడల్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ గురువారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రత్యేక డీజే సౌండ్ సిస్టంతో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా అందిస్తున్న వసతులను తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు పి.సునందా గ్రేస్, ఉపాధ్యాయులు ఎం.ప్రభాకర్‌రెడ్డి, టి.సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు అమ్మఒడి లాంటివి



హనుమంతునిపాడులో ర్యాలీ

హనుమంతునిపాడు: అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మ ఒడిలాంటివని వెలిగండ్ల ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ దేవకృపావరం అన్నారు. మండల కేంద్రంలో గురువారం అంగన్‌వాడీ పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీలు కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్ షేక్ గౌషీసాబేగం యక్కంటి రాధమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండలం కామేపల్లిలోని శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రెండో రోజు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శుక్రవారం మూడో రోజుతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కార్యనిర్వహణాధికారి వై.భైరాగి వివరించారు.

సచివాలయ తలుపులు మూసిన గ్రామస్తులు



సచివాలయ తలుపులు మూసిన గ్రామస్తులు

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండలం చింతలపాలెంలో నెల రోజులుగా రక్షిత మంచినీటి పథకం ద్వారా తాగునీటి సరఫరా చేయక పోవడంతో ఆగ్రహించిన గ్రామ ప్రజలు గురువారం గ్రామ సచివాలయ తలుపులు మూసి తమ నిరసన వ్యక్తం చేశారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి కిశోర్ నిధుల కొరత కారణంగా తాగునీరు సక్రమంగా సరఫరా చేయలేకపోతున్నామని, సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు.



కామేపల్లి ప్రభుత్వ ఆస్పత్రి



ఆపరేషన్ థియేటర్ ఇలా..

అధ్వానంగా కామేపల్లి ప్రభుత్వ వైద్యశాల

- పురాతన భవనంలో నిర్వహిస్తున్న ఆస్పత్రి
- వర్షం పడితే గోడలు షాక్ కొట్టాల్సిందే
- తడిసి ముద్దవుతున్న మందులు నిల్వ ఉంచే గది
- అసంపూర్తిగా నిలిచిన నూతన భవన నిర్మాణం
- పాత భవనంలో ఆస్పత్రి సిబ్బంది, రోగుల అవస్థలు



అసంపూర్తిగా నిలిచిన నూతన భవన నిర్మాణ పనులు

జరుగుమల్లి (సింగరాయకొండ):

జరుగుమల్లి మండలం కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యలకు నిలయంగా మారింది. ఈ ఆస్పత్రిలో ప్రధానంగా వాడుక నీటి సమస్య ఉంది. ఆస్పత్రి పురాతనమైన భవనంలో ఉండటంతో విద్యుత్ వ్యవస్థ సక్రమంగా లేక వర్షం పడిందంటే ఆస్పత్రి గోడలు షాకు కొడతాయని ఆస్పత్రి వర్గాలు చెబుతుండగా రోగులు కూడా ధ్రువీకరిస్తున్నారు. ఆస్పత్రి ఆవరణలో సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మిగిలిన పనులు పూర్తి చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత సంవత్సర కాలంలో ఒక్క రూపాయి పని కూడా జరగక నూతన భవన నిర్మాణ పనులు ఆగిపోవడంతో ఆస్పత్రి సిబ్బందితో పాటు రోగులు కూడా పాత భవనంలోనే విధులు నిర్వహించాల్సిన దుస్థితి ఉంది.

వాడుక నీటికి ఇబ్బంది

ఆస్పత్రిలో వాడుకనీటికి ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఉంది. చాలా కాలంగా ఆస్పత్రిలో వాడుక నీటి సౌకర్యం లేదు. ఆస్పత్రికి, పంచాయతీకి చెందిన రక్షిత మంచినీటి పథకం కనెక్షన్ ఉన్నా సక్రమంగా వచ్చే పరిస్థితి లేదు. ఇటీవల ఆస్పత్రికి సమీపంలో కస్తూరిబా పాఠశాల నిర్మాణ పనులు జరుగుతుండటంతో పైపులైను మరమ్మతులు చేశారని, దీంతో రక్షిత మంచినీరు ఆస్పత్రి ఆవరణలోని సంపులోకి వస్తాయని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఆ నీటిని మోటారు ద్వారా ఓవర్ హెడ్‌కు సరఫరా చేయాల్సి ఉండగా తరుచూ మోటారు మరమ్మతులకు గురవటంతో ఆస్పత్రికి వచ్చే తమకు నీరు కావాలంటే బక్కెట్‌తో సంపులోని నీటిని తోడుకుని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉందని ఆస్పత్రికి వచ్చే రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆస్పత్రి పరిసరాలు అపరిశుభ్రం

ఆస్పత్రి పరిసరాలు పిచ్చిచెట్లతో నిండి ఉండటంతో పాములు, తేళ్లు వంటి విష పురుగులు తరుచూ వస్తుంటాయని ఆస్పత్రి వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆస్పత్రిలో మరుగుదొడ్లు కూడా అధ్వానంగా ఉన్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు కనీస వసతులు కల్పించేందుకు కృషి చేయాలని, ప్రధానంగా నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేసి తమ ఇబ్బందులు తీర్చాలని ఆస్పత్రి వర్గాలతో పాటు రోగులు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



రక్షిత మంచినీటి పథకం సంపు



అధ్వానంగా ఉన్న మరుగుదొడ్డి



ఆస్పత్రి భవనం చుట్టూ ఉన్న పిచ్చిచెట్లు

కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటా..

- వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్



సంస్మరణ సభలో మాట్లాడుతున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ బలోపేతానికి కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, నాయకుడు ఎంతటి వారైనా పార్టీ అభ్యున్నతికి కృషి చేయకుండా మాటలు చెబితే ఉపేక్షించేది లేదని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన పార్టీ సీనియర్ నాయకులు బొక్కిసం ఉపేంద్ర, గోళ్లమూడి సుందరరామిరెడ్డి, ముండ్లమూరి వెంకటేశ్వర్లు, రైతు చల్లా మధుసూదనరెడ్డి సంస్మరణ సభలో గురువారం సాయంత్రం ఆయన పాల్గొన్నారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ గోళ్లమూడి సుందరరామిరెడ్డికి మాజీ సర్పంచ్‌గా, సాగునీటి సంఘం అధ్యక్షుడిగా 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, బొక్కిసం ఉపేంద్ర రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని, జగనన్న లాగా రాజకీయాల్లో దూకుడుగా ఉంటూ తాను అనుకున్నది ఎంత కష్టమైనా పూర్తి చేసే వ్యక్తి అని కొనియాడారు. పొన్నలూరు మండలం వెంకుపాలెం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు రాజకీయాల్లో పెద్దరికం గల మంచి వ్యక్తి అని కొనియాడారు. రైతు చల్లా మధుసూదనరెడ్డి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు చేసిన సేవలకు గుర్తుగా పార్టీ కార్యాలయంలోనే సంస్మరణ సభ ఏర్పాటు చేసి వారి సేవలను స్మరించుకోవటం మనందరి ప్రధాన కర్తవ్యమన్నారు. జగనన్న పాదిలి పర్యటనను భారీ స్థాయిలో వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయటంపై ఆయన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఇటీవల కాలంలో టీడీపీ శ్రేణులు పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఆస్తులు ధ్వంసం చేశారన్నారు. ఎవరు ఇబ్బంది పెడుతున్నారో వారి పేర్లను మీకు మీ ఇష్టం వచ్చిన పుస్తకంలో రాసుకోండని, అవకాశం వస్తే వారిని వదిలి పెట్టేది లేదని నాయకులు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వీరి సేవలను కొనియాడి వీరితో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరి చిత్రపటాలకు పూలు చల్లి నివాళులర్పించి కొంతసేపు మౌనం పాటించారు. పార్టీ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, పిన్నిక శ్రీనివాసులు, బచ్చల కోటేశ్వరరావు, ఇనకొల్లు సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఢాకా పిచ్చిరెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చొప్పర వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాదంశెట్టి గుప్తా, యువజన విభాగం అధ్యక్షుడు మారంరెడ్డి గంగాధర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు వీరవసంతరావు, మండల ఉపాధ్యక్షుడు గొల్లపోతు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆబిద్‌అలీ, బొక్కిసం సుబ్బారావు, భువనగిరి సత్యనారాయణ, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, కాటా మాధవరావు, షేక్ కరీం, చొప్పర శివ, పాలూరి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం



మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరిరూరల్: బడిఈడు పిల్లలందరనీ పాఠశాలల్లో చేర్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్మన్, న్యాయవాది ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని అవగాహన ర్యాలీ, న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఎంఈఓ యువీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే .. రేపటి భావిభారత పౌరులని.. ప్రతి పిల్లవాడ్ని పాఠశాలలో చేర్పించాలన్నారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ జానీ షాహీద్, న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకున్న.. పనికి పంపించినా.. చట్టరిత్యా శిక్షార్హులు అవుతారన్నారు. బాల కార్మిక నిషేధ చట్టాలపై అవగాహన కల్పించారు. బాల కార్మికులను గుర్తిస్తే 100, 112, 1098, 15100 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, పారలీగల్ వలంటీర్లు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మంద్రు రమేష్, జి.శ్యామ్యుల్ గెర్షోమ్, సలోమి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులంలో సీట్లు ఖరారు చేసుకోవాలి

కొండపి: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులంలో ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులు తక్షణమే సీట్లు ఖరారు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అరుణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఐదో తరగతి ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులకు ఫోన్‌లో సమాచారం తెలియజేశామన్నారు. తమ సమాచారం అందుకున్న విద్యార్థులు వెంటనే వచ్చి సీట్లు ఖరారు చేసుకోవాలని, లేనిపక్షంలో అడ్మిషన్లు కోల్పోతారన్నారు. ఐదో తరగతిలో మిగులు సీట్లకు రెండో జాబితాను త్వరలో విడుదల చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

ఏడాదికి 200 రోజుల పని కల్పించాలి



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

టంగుటూరు: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఏడాదికి 200 రోజుల పని దినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కందులూరులో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతంలో ఆయన గురువారం పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ పనులన్నీ పూర్తయ్యాయని, ఉపాధి హామీ పనులు తప్ప గ్రామీణ ప్రజలకు ఎటువంటి ఆసరా లేదన్నారు. ప్రస్తుతం వంద రోజుల పని కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా 50 శాతం మందికి కూడా కల్పించడం లేదన్నారు. ఒక కుటుంబంలో నలుగురు ఉంటే వారికి ఉపాధి హామీ పని కేవలం 25 రోజులు మాత్రమే లభిస్తుందన్నారు. గత 12 వారాలుగా ఆగిపోయి ఉన్న ఉపాధి బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కూలీలకు బకాయిలు విడుదల చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రోజుకు రూ.600 పెంచాలని కోరారు. ఉపాధి పని చేసే క్రమంలో కూలీలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, ఎండల తాకిడికి వడదెబ్బ తగిలి మరణిస్తున్నారని, అటువంటి వారికి నష్టపరిహారం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని పరిస్థితుల్లో ఉన్న వారికి పరిహారంతో పాటు మస్టర్ వేసి ఉపాధి వేతనం అందించాలని కోరారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజెస్ మాట్లాడుతూ జాబ్ కార్డు లేని వారికి వెంటనే మంజూరు చేయాలని, పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన ఉండాలి



ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి అనిల్

మర్రిపూడి: మండల వాసులు ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఫ్లోరోసిస్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ వి.అనిల్ అన్నారు. మండలంలోని పన్నూరు, వల్లాయపాలెం గ్రామాల్లో ఫ్లోరోసిస్ బాధితులను ఆయన గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వాసులు శుద్ధ జలాలు మాత్రమే సేవించాలన్నారు. చేతి పంపు నీటికి దూరంగా ఉండాలని సూచించారు. ఫ్లోరైడ్ అత్యధికంగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. పళ్లు గార పట్టడం, కాళ్లు వంకర తిరగడం ఫ్లోరోసిస్ లక్షణాలన్నారు. ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప వైద్యశాలకు రావాలని సూచించారు. బాధితులకు ఇచ్చిన సపోర్టింగ్ స్టిక్కర్ స్టిచింగ్, ప్లంబర్ బెల్ట్, టాయిలెట్స్, వాకర్స్, నెట్‌బెల్ట్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం బాధితులకు మల్టీ విటమిన్, క్యాల్షియం మాత్రలు అందజేశారు. మాత్రల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఫ్లోరోసిస్ బాధితులు ఉంటే వారికి ప్రభుత్వం ద్వారా పరికరాలు అందజేస్తామన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధి ఎలా సోకుతుందో గ్రామస్తులకు వివరించారు. ఆయన వెంట కాకర్ల వైద్యాధికారి సాయి రచిత, అంజిరెడ్డి, ఏడుకొండలు, శ్రీకాంత్, వీరాంజనేయులు, శిరీషా, ఆరీఫా పాల్గొన్నారు.



దద్దాల, నాయకులను సన్మానిస్తున్న ఉభయదాతలు

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న దద్దాల

పామూరు: మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల పూజల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఉభయదాతలు ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఇర్రి క్రిష్టారెడ్డి, చెనికల శ్రీను, దుద్దుకూరి శ్రీను, రేగులగడ్డ నాగరాజు, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, ఏడుకొండలు, శ్రీరామ శ్రీనివాసులు, జె.గోవిందయ్య, తుపాకుల ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల ఎంపిక

కొండపి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కొండపి మండల అనుబంధ విభాగాల అధ్యక్షులను పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం సాయంత్రం ప్రకటించింది. యూత్ వింగ్ అధ్యక్షుడిగా టి.రవీంద్రారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎం.ఈశ్వరమ్మ, రైతు విభాగం అధ్యక్షుడిగా దివి శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షుడిగా బి.కొర్నేలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్.విజయరామరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా పి.బ్రహ్మయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా షేక్ సుల్తాన్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా వర్ల కోటేశ్వరరావు, స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా బి.శ్రీ హరిబాబు, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడిగా సీహెచ్ సుధాకర్, ఆర్టీఐ వింగ్ అధ్యక్షుడిగా పి.నరసింహారావు, వలంటీర్స్ వింగ్ అధ్యక్షుడిగా బి. పుల్లారెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా వి.శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్టీయూసీ అధ్యక్షుడిగా వై.వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ వింగ్ అధ్యక్షురాలిగా బి. నారాయణమ్మ, కల్చరల్ వింగ్ అధ్యక్షుడిగా పి.శ్రీనివాసరావు, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడిగా యూ.వినోద్ కుమార్, దివ్యాంగ విభాగం అధ్యక్షుడిగా ఎం.తిరుపతి స్వామి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా షేక్ నజీర్ నియమితులయ్యారు.

సింగరాయకొండ: జరుగుమల్లి, కొండపి, సింగరాయకొండ, పొన్నలూరు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను గురువారం ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

జరుగుమల్లి మండలం..

యువజన విభాగం అధ్యక్షుడిగా పి.అశోక్, మహిళా విభాగం తగరం మాధవి, రైతు విభాగం సోము సుబ్బారెడ్డి, బీసీ సెల్ కె. శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ కనపర్తి వినోద్, ఎస్టీ సెల్ ఎం.కిషోర్ బాబు, మైనారిటీ సెల్ జి.మస్తాన్ సాహెబ్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ కె.జగన్, స్టూడెంట్ వింగ్ బి.కోటేశ్వరరావు, పంచాయతీరాజ్ వింగ్ బి.మాల్యాద్రి, ఆర్‌టీఐ వింగ్ ఎం.మాధవరెడ్డి, వలంటీర్స్ వింగ్ జి.రాఘవేంద్ర, వీవర్స్ వింగ్ పి.వీరాంజనేయులు, వాణిజ్య విభాగం కె.వెంకటేశ్వర్లు, వైఎస్సార్ టీయూసీ కె.వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ వింగ్ కె.రాములమ్మ, కల్చరల్ వింగ్ పి.రామకృష్ణ, సోషల్ మీడియా వింగ్ అనిల్‌కుమార్, దివ్యాంగుల విభాగం పి.శ్రీనివాసరావు, పబ్లిసిటీ విభాగం కె.కృష్ణ నియమితులయ్యారు.

సింగరాయకొండ మండలం..

యూత్‌వింగ్ కోమిట్ల వెంకారెడ్డి, మహిళా విభాగం చిన్నమ్మగారి బుజ్జమ్మ, రైతు విభాగం గాలి బుజ్జి, బీసీ సెల్ కుంచాల రవి, ఎస్సీ సెల్ పెరికాల సునీల్‌కుమార్, ఎస్టీ సెల్ కత్తి రవి, మైనారిటీ సెల్ షేక్ అల్లాభక్షు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ వి.జక్రయ్య, స్టూడెంట్ వింగ్ ఎల్.నరేష్, పంచాయతీరాజ్ వింగ్ చొప్పర శివ, ఆర్టీఐ వింగ్ ఆర్. అంకయ్య, వలంటీర్స్ వింగ్ కె.హనుమంతరావు, వాణిజ్య విభాగం సోమిశెట్టి సురేష్, వైఎస్సార్ టీయూసీ టి. ధర్మారావు, అంగన్‌వాడీ వింగ్ ముదిరెడ్డి భాగ్యలక్ష్మి, కల్చరల్ వింగ్ కె.నవీన్‌రెడ్డి, సోషల్ మీడియా వింగ్ మిడసల జెస్సిపాల్, దివ్యాంగుల విభాగం షేక్ నౌషాద్, పబ్లిసిటీ వింగ్ టి.యానాదిలు నియమితులయ్యారు.

పొన్నలూరు మండలం..

యూత్ వింగ్ పి.గురుబ్రహ్మం, మహిళా విభాగం జి.కళ్యాణి, రైతు విభాగం బి.కోటేశ్వరరావు, బీసీ సెల్ ఎన్.వంశీకృష్ణ, ఎస్సీ సెల్ జి.విజయకుమార్, ఎస్టీ సెల్ ఎస్.శ్రీను, మైనారిటీ సెల్ షేక్ మస్తాన్‌వలీ, క్రిస్టియన్ మైనారిటీ సెల్ కె.మహేష్, స్టూడెంట్ వింగ్ డి.యశ్వంత్‌రెడ్డి, పంచాయతీ రాజ్ వింగ్ బి.సుధాకర్‌రెడ్డి, ఆర్టీఐ వింగ్ కె.శ్రీరామ్, వలంటీర్స్ వింగ్ ఐ. సుకుమార్, వాణిజ్య విభాగం ఎం.సంజీవరెడ్డి, వైఎస్సార్ టీయూసీ జి.భాస్కర్, అంగన్‌వాడీ వింగ్ బి.శాంతి, కల్చరల్ వింగ్ కె.మాలకొండయ్య, సోషల్ మీడియా వింగ్ ఎం.గోపి, దివ్యాంగుల విభాగం ఎం.మాధవరెడ్డి, పబ్లిసిటీ వింగ్ సీహెచ్ పద్మనాభరెడ్డి నియమితులయ్యారు.

నాణ్యమైన బేళ్లకే అధిక ధర



వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి సునీల్‌కుమార్



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి శ్రీనివాసరావు

కొండపి: నాణ్యమైన పొగాకు బేళ్లకే అధిక ధర లభిస్తుందని కొండపి వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ అన్నారు. గురువారం వేలం సందర్భంగా రైతులకు ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేళ్లలో అన్య పదార్థాలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పొగాకును అనధికారికంగా అమ్మకాలు చేపట్టరాదన్నారు. గురువారం స్థానిక పొగాకు వేలం కేంద్రంలో నిర్వహించిన వేలంలో క్లస్టర్ పరిధిలోని చౌటపాలెం, దాదానాయుడుపాలెం, దాసిరెడ్డిపాలెం, కొండపి, పోలిరెడ్డిపాలెం, రామాయపాలెం గ్రామాలకు చెందిన రైతులు 803 బేళ్లను వేలానికి తీసుకొచ్చారు. అందులో 663 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 140 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర కేజీ రూ.180, సరాసరి ధర కేజీ రూ.247.51గా నమోదైంది. వేలంలో 19 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాలతో భూమి సారవంతం

టంగుటూరు: పొగాకు రైతులు తమ పొలాల్లో పచ్చిరొట్ట విత్తనాలు నాటి కలియదున్నితే భూమి సారవంతమై నాణ్యమైన దిగుబడులు వస్తాయని, అలాగే పంట మార్పిడి చేయాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో గురువారం నిర్వహించిన వేలంలో కాకుటూరివారిపాలెం, తూర్పునాయుడుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 975 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 656 కొనుగోలు జరిగాయి. 319 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280 పలకగా, కనిష్ట ధర రూ.180 పలకగా, సరాసరి రూ.239.86 ధర పలికింది. వేలంలో మొత్తం 28 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

గరుడ వాహనంపై నారసింహుడు



గరుడ వాహనంపై వరాహ లక్ష్మీనరసింహ స్వామిని ఊరేగిస్తున్న భక్తులు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరశింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారు గరుడవాహనంపై గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలోని సోమరాజుపల్లి గ్రామానికి ప్రత్యేక పూజలందుకునేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు చలవ పందిళ్లు వేసి ఆ పందిళ్ల వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి స్వామి వారు గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన స్వామి వారి కళ్యాణోత్సవం కార్యక్రమం ఉదయం జరుగుతుండగా సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కృష్ణవేణి వివరించారు.